## లింగంపల్లి రైల్వే బ్రిడ్జి పనుల పరిశీలన



లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద కొనసాగుతున్న పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, డిసెంబర్ 29: లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద కొనసాగుతున్న అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి శుక్రవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పరిశీలించారు. పనులు వివరాలను సంబంధిత అధికారులను అడిగా తెలుసుకున్నారు. వరద ముంపు నివారణ చర్యల్లో భాగంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్న ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. దాదాపు రూ. 4 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మారబోయిన రాజుయాదవ్ పాల్గొన్నారు.

## నృత్య ప్రదర్శన..



మాదాపూర్‌లోని శిల్పారామంలో కొనసాగుతున్న ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళాలో శుక్రవారం పలువురు కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన కిరణ్ శిష్య బృందం చక్రి నృత్యాలను, తమిళనాడుకు చెందిన జానపద నృత్యాలు కర్గం, కావడి, తప్పటం అంశాలను ప్రదర్శించగా, డాక్టర్ వనజ ఉదయ్ శిష్య బృందం, కరుణ శిష్య బృందాలు కూచిపూడి నృత్య ప్రదర్శనలతో అలరించారు. అనంతరం డాక్టర్ దేబిజాని ఛటర్జీ బృందం ప్రదర్శించిన భరతనాట్య నృత్యాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.

– కొండాపూర్, డిసెంబర్ 29

## న్యూ ఇయర్ వేడుకలకు ట్రాఫిక్ ఆంక్షలు

శేరిలింగంపల్లి, డిసెంబర్ 29: న్యూఇయర్ వేడుకలకు సంబంధించి రాయదుర్గం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పలు అంక్షలు అమలులో ఉంటాయని సీఐ శ్రీనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31వ తేది ఆదివారం రాయదుర్గం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రండ్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తనిఖీల్లో పట్టుబడిన వారికి రూ. 10 వేలు జరిమాన లేదా జైలు శిక్ష విధించనున్నట్లు పేర్కొన్నారు. రాయదుర్గం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని షేక్‌పేట–రాయదుర్గం వంతెన, బయోడైవర్సిటీ లెవల్ వన్, లెవల్ టూ ఫ్లైఓవర్లు, గచ్చిబౌలి–శిల్పా లేఅవుట్ ఫ్లైఓవర్, నాలెడ్జిసిటీ ఐకియా ఫ్లైఓవర్లు 31వ తేదీన రాత్రి తాత్కాలికంగా మూసివేయబడునని తెలియజేశారు.

**లోక్ అదాలత్‌లో పెండింగ్ కేసుల పరిష్కారం**

30వ తేదీ శనివారం డ్రంక్ అండ్ డ్రైవ్, లైసెన్సు రహిత ప్రయాణం, మైనర్ డ్రైవింగ్ పెండింగ్ కేసులకు సంబంధించి రాయదుర్గం, గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ల పరిధుల్లో మెగా లోక్ అదాలత్ నిర్వహించి కేసులు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. పాత కేసులకు సంబంధించి ట్రాఫిక్ పీఎస్‌కు వస్తే సత్వరమే కేసులు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెట్‌లో సత్తా చాటాలి



మాస్టర్ అథ్లెట్‌లో ఎంపికైన వారికి ట్రాక్ సూట్లను అందజేసిన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండా విజయ్ కుమార్

కొండాపూర్, డిసెంబర్ 29: మాస్టర్ అథ్లెట్ రాష్ట్ర స్థాయి పోటీల్లో రంగారెడ్డి మాస్టర్ అథ్లెట్ సత్తా చాటి పేరు ప్రతిష్టతలు తీసుకురావాలని మాస్టర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండా విజయ్ కుమార్ అన్నారు. ఈ నెల 30, 31 తేదీల్లో గచ్చిబౌలి స్టేడియంలో చేపట్టనున్న రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్ పోటీల నేపథ్యంలో శుక్రవారం చందానగర్ డివిజన్‌లోని పీజేఆర్ స్టేడియంలో నిర్వహించిన మాస్టర్ అథ్లెటిక్ ఎంపికకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండా విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సురేందర్, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తుమ్మల ఏసురత్నం, లీలావతి, నాగలక్ష్మి, మానస, జ్యోతి, జితేందర్ పటేల్ తదితరులు ఉన్నారు.

## కొండాపూర్‌లో విద్యుత్ మరమ్మతులు

కొండాపూర్, డిసెంబర్ 29 : కొత్తగూడ సబ్‌స్టేషన్ పరిధిలోని 33కేవీ విద్యుత్ తీగల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు కొండాపూర్ ఏఈ రాజశేఖర్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఓయూ కాలనీ, గోల్డెన్ తులిప్, కేఎంఆర్ ఎస్టేట్స్, కాంతి వనం, సెంట్రల్ పార్క్ ఫేజ్ –2,3, మాధవహిల్స్, శ్రీరామ్‌నగర్ సీ బ్లాక్ కాలనీల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

## దరఖాస్తు కేంద్రాలవద్ద..

**ప్రజాపాలన కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ**

# ఇబ్బందుల్లేకుండా చూడాలి

మియాపూర్/శేరిలింగంపల్లి, డిసెంబర్ 29 : ఆరు గ్యారంటీలకు సంబంధించి కేంద్రాలలో దరఖాస్తుల స్వీకరణలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. కేంద్రాలలో అధికారులు, సిబ్బంది తగు సంఖ్యలో ఉండి పర్యవేక్షణ చేపట్టాలని ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజాపాలన రెండో రోజు కార్యక్రమంలో భాగంగా హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, మియాపూర్ డివిజన్‌లలో కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస్‌రావు, దొడ్ల వెంకటేశ్ గౌడ్, ఇతర ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ శుక్రవారం దరఖాస్తు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే నెల ఆరో తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుందని, ప్రజలు సైతం నిర్ధారిత షెడ్యూల్ మేరకు కేంద్రాలలో దరఖాస్తులు అందించాలన్నారు. ప్రజల నుంచి వచ్చే డిమాండ్‌ను బట్టి అదనంగా దరఖాస్తు స్వీకరణ గడువు పొడిగించాలని ఆయన సూచించారు. ఎమ్మెల్యే గాంధీ వెంట ఆయా డివిజన్ల పార్టీ శ్రేణులు ఉన్నారు.

● నియోజకవర్గంలోని పలు ప్రజా పాలన దరఖాస్తు కేంద్రాలను నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు జగదీశ్వర్ గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దరఖాస్తు ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

**ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

ప్రజాపాలన కేంద్రాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డికాలనీ మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన ప్రజాపాలన కేంద్రాన్ని ఆయన స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి పరిశీలించారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకులు మారబోయిన రాజుయాదవ్, శ్రీకళ, పద్మరావు, బసవయ్య, జమ్మయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



హైదర్‌నగర్ డివిజన్ రాం నరేశ్‌నగర్ కేంద్రంలో దరఖాస్తుదారుకు ఫారం అందిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు



పాపిరెడ్డికాలనీ మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రంలో ప్రజలకు దరఖాస్తు ఫారాలు అందజేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



ఆల్విన్ కాలనీ డివిజన్‌లో దరఖాస్తు ప్రక్రియను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకుడు జగదీశ్వర్ గౌడ్

# ఏర్పాట్లు బాగున్నాయి..




యూసుఫ్‌గూడలో సిబ్బందితో మాట్లాడుతున్న జడ్సీ శ్రీనివాస్ రెడ్డి

జూబ్లీహిల్స్,డిసెంబర్29: యూసుఫ్‌గూడ సర్కిల్‌లో ప్రజా పాలన కేంద్రాలలో ఏర్పాట్లు బాగున్నాయని జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కితాబిచ్చారు. శుక్రవారం యూసుఫ్‌గూడలో ప్రజాపాలన కౌంటర్లను సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సేవా ఎస్లావత్ పాల్గొన్నారు.



యూసుఫ్‌గూడలో ప్రజా పాలన కేంద్రంలో దరఖాస్తులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్ తదితరులు

**అర్హులు సద్వినియోగం చేసుకోవాలి..**

జూబ్లీహిల్స్,డిసెంబర్29: రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం పథకం అమలుకు ఏర్పాటుచేసిన ప్రజా పాలన కేంద్రాలలో శుక్రవారం జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్ దరఖాస్తులు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ ఆదేశాల మేరకు వెంకటగిరిలోని స్రవంతి నగర్ కమ్యునిటీ హాల్‌లో, కమలాపురి కాలనీలోని కమ్యునిటీ హాల్, శ్రీకృష్ణనగర్ కమ్యునిటీహాల్, యూసుఫ్‌గూడ బస్తీ దవాఖాన ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కేంద్రాలలో లబ్ధిదారులకు దరఖాస్తు ఫారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులతో పాటు బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సంతోష్ ముదిరాజ్, నర్సింగ్ దాస్, నాయకులు బసవరాజు, వేణుగోపాల్, సత్యనారాయణ, గీతాగౌడ్, బాబి, గోపాలస్వామి, అరుణ, అశోక, సీహెచ్.సాయిలక్ష్మి, ప్రసన్న, షబ్బీర్, వెంకటేశ్, శంకర్, సంతోష్, శరత్, పవన్ యాదవ్, బొట్టురవి, గణేశ్ పాల్గొన్నారు.

## రెండు గంటల పాటు గేట్లు మూసివేత

- అసౌకర్యానికి గురైన దరఖాస్తుదారులు
- ప్రజా పాలనలో పోలీసుల ఓవరాక్షన్
- జాడలేని మహిళా పోలీసులు



గేట్ మూసివేయడంతో బయట నిలబడి ఎదురు చూస్తున్న మహిళలు

వెంగళరావునగర్, డిసెంబర్ 29:ప్రజా పాలనలో పోలీసుల ఓవరాక్షన్ చేశారు. మహిళా దరఖాస్తుదారుల పట్ల పురుష పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. మధ్యాహ్నం రెండు గంటల పాటు గేట్లను మూసేయడంతో జనం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బోరబండ పోలీసు స్టేషన్ పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్ ఫాతిమానగర్‌లోని కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలనలో శుక్రవారం మహిళలు దరఖాస్తులు ఇచ్చేందుకు వచ్చారు. అక్కడ గేటు వద్ద బోరబండ పోలీసు స్టేషన్‌కు చెందిన ఓ కానిస్టేబుల్, హోం గార్డ్ విధుల్లో ఉన్నారు. దరఖాస్తుల ఫాం కోసం వచ్చిన మహిళల పట్ల కానిస్టేబుల్ దురుసుగా ప్రవర్తించడంతో స్థానికులు ఎదురు తిరిగారు. దరఖాస్తు చేసుకునేందుకు భర్తతో కమ్యూనిటీహాల్ వచ్చిన వారిని అడ్డుకుని కేవలం ఒక్కరినే లోపలికి అనుమతించడంతో వారు అసౌకర్యానికి గురయ్యారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు గేట్లను మూసేసి లోపలికి వెళ్లడానికి అనుమతించమంటూ పోలీసులు జనాన్ని అడ్డుకున్నారు.

**ప్రజాపాలన కేంద్రం వద్ద మహిళా పోలీసుల కొరత**

ప్రజా పాలన కేంద్రం వద్ద మహిళా దరఖాస్తుదారులు అధికంగా ఉన్నప్పటికీ మహిళా పోలీసులు ఉండకపోవడంపై బోరబండ ఇన్‌స్పెక్టర్ విజయ్‌ను వివరణ కోరగా..మహిళలు అధికంగా ఉన్న చోట మహిళా పోలీసులను ఏర్పాటు చేస్తున్నామని..మహిళా సిబ్బంది కొరత ఉందని ఆయన అంగీకరించారు.

## రెండో రోజు యూసుఫ్‌గూడ సర్కిల్‌లో 11,723 దరఖాస్తులు

**దరఖాస్తు ఫారాలు విక్రయిస్తే చర్యలు: డీసీ సేవా ఎస్లావత్**

జూబ్లీహిల్స్,డిసెంబర్29: ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా రెండో రోజు యూసుఫ్‌గూడ సర్కిల్‌లో 11,723 దరఖాస్తులు స్వీకరించారు. అభయహస్తం పథకంలో 8945 దరఖాస్తులు, రేషన్ కార్డు తదితర పథకాల కోసం 2778 దరఖాస్తులు స్వీకరించినట్లు డిప్యూటీ కమిషనర్ సేవా ఎస్లావత్ తెలిపారు. మీ సేవా కేంద్రాలలో, జిరాక్స్ సెంటర్‌లలో దరఖాస్తు ఫారాలు ఎక్కువ ధరలకు విక్రయిస్తున్న ఆయా కేంద్రాలపై చర్యలు తీసుకుంటామన్నారు. కాగా రెండు రోజులుగా కొనసాగుతున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా యూసుఫ్‌గూడ సర్కిల్‌లో ఇప్పటి వరకు 18,637 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు.

**PUBLIC NOTICE**

The General public is hereby informed that my clients **Sri AMAN GUPTA** S/o. Sri Umesh Kumar Gupta and others are jointly entered into an agreement of sale on dated 29-12-2023 to Purchase the Plot Bearing No. 26, admeasuring 229 Sq.Yards or equivalent to 191.44 Sq.Mtrs., in Sy.No. 104, Situated at **NANAKRAMGUDA VILLAGE,** GHMC Serilingampally Circle, Serilingampally Mandal, Ranga Reddy District, T.S. and bounded by NORTH: Plot No. 25, SOUT: Plot No. 27, EAST: 30' Wide Road, WEST: Neighbour's, from **Smt LAKKU LAXMI PRAVEENA** W/o Sri Lakku Venkat Reddy and paid substantial amount towards earnest money as a part of sale consideration.

Any person's having any right, claim, title or interest of any nature whatsoever may contact the undersigned with the relevant documents within **SEVEN DAYS** from this date failing which our clients shall conclude the sale transaction and any objections thereafter shall be deemed to have been waived and shall not be entertained.

**M/S M.S.REDDY LAW FIRM**
**METTU SRINIVAS REDDY**
**METTU BHASKER**, Advocates
# 5-1-574/ABCD, Bank Street, Koti, Troop Bazar, Hyderabad.T.S.
Cell No. 8328574800,9948093330